# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 05 ఆగష్టు 2024


## పర్యావరణ పరిరక్షణ అందరిబాధ్యత

**డిఎస్పీ కొండయ్యనాయుడు**

**మదనపల్లెక్రైం, ఆగస్టు 4 ప్రభాతవార్త :**



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మదనపల్లె డిఎస్పీ డి.కొండయ్యనాయుడు తెలిపారు. ఆదివారం డిఎస్పీ కార్యాలయం లో ఆయన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడు తూ పచ్చదనం, పరిశ్రుభత ఆరోగ్యాన్ని కాపాడుతాయన్నారు. ఈరెండింటి పట్ల ప్రజలు నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో నిమ్మనపల్లె ఎస్ఐ లోకేష్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ రామ్మూర్తి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మలమడుగులో చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

**జమ్మలమడుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



జమ్మలమడుగులో కొలువైన శ్రీచౌడేశ్వరి దేవి జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం 650 కలశ బిందెలతో గ్రామో త్సవం నిర్వహిం చారు. నాగులకట్ట వీధి నుంచి పలగాడి వీధి, మెయిన్ బజా ర్, మార్కెట్, పాత బస్టాండు, తాడిపత్రి రోడ్డు మీదుగా బ్రహ్మోత్సవం కొనసాగింది. అమ్మవారి వేషధారణ నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# త్వరలో మహిళామూర్తులకు శుభవార్త

**- 16 ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన రవాణా యువజన, క్రీడా శాఖామంత్రి, కడప ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యుడు**

**కడప కార్పొరేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

గత జగన్‌పాలనలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వీర్యమైందని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. సీఎం నారా చంద్రబాబునాయుడు సుమారు 1400 బస్సులు ఏపీఎస్ ఆర్టీసీ పరిధిలోకి తెచ్చారని, సుమారు 400 బస్సులు రోడ్ల మీదికి వచ్చాయన్నారు. ఏ ఉద్దేశంతో ఏపీఎస్ ఆర్టీసీ స్థాపించారో గత ఐదేళ్లలో నిర్వీర్యమైన సంస్థను గాడిలో పెట్టేందుకు సీఎం చర్యలు చేపడుతున్నారు. ఆదివారం కడప ఆర్టీసీ బస్ డిపోలో 16 నూతన ఆర్టీసీ బస్సులను రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి, ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రవాణా సంస్థ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదన్నారు. మన జీవనంలో ఆర్టీసీ బస్సు ఒక భాగమని గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులు వెళ్లడం జరుగుతోందన్నారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అతి త్వరలోనే మహిళామూర్తులకు ఒక శుభవార్త చెబుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.







## వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా కాలువలకు నీరు విడుదల

**– రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



**గాలివీడు, ఆగస్టు 4(ప్రభాతవార్త):**

వ్యవసాయానికి సాగు మరియు తాగునీటి అవసరాలకు వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా నీరు విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, గాలివీడు మండలంలోని వెలిగల్లు ప్రాజెక్టు గేటు ఎత్తి రైట్ కెనాల్‌కు నీరు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెలిగల్లు ప్రాజెక్టు పరిసర ప్రాంతాల రైతులకు మరియు తాగునీటి అవసరాల నిమిత్తం వెలిగల్లు ప్రాజెక్టు నుంచి రైట్ కెనాల్‌కు నీరు వదలడం జరిగిందన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎక్కడ కూడా నీటిసమస్య ఉండదని ప్రస్తుతం ప్రాజెక్టు నుంచి 30 క్యూసెక్కులకు పెంచడం జరుగుతుందన్నారు. రాబోయే 3 నెలల వరకు 50 క్యూసెక్కుల నీరు వదల డం జరుగుతుందన్నారు. వెలిగల్లు ప్రాజెక్టు కెపాసిటీ మూయడం జరుగుతుందన్నారు. వెలిగల్లు ప్రాజ ెక్టు కెపాసిటీ 4.64 టీఎంసీ కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 2.77 టీఎంసీల నీరు నిలువ ఉందన్నారు. ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయడంతో ఈ ప్రాంత రైతులకు మరియు తాగునీటి అవసరాలకు ఎటువంటి నీటిసమస్య ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డీఈ శిరీష్‌కుమార్, నీటిపారుదల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటిలో 2వేల ఎకరాలు భూమి హాంఫట్?

**– జిల్లా అవుతుందనే ముందస్తుగా తెలియడంతోనే తక్కువ ధరలకు రైతుల వద్ద కొనుగోలు**



**రాయచోటి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా రాయచోటి సబ్ డివిజన్ పరిధిలోని పలుచోట్ల సుమారు 2వేల ఎకరాల వరకు జరిగినట్లు పలువురు టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. 2019 నుంచి 24 వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం వలన ఆ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు చిల్లి గవ్వ కూడా ఎలాంటి ఆదాయాలు లేకపోవడం వల్ల అప్పటి సీఎం జగన్‌ను అడ్డుపెట్టుకొని కొందరు ప్రజా ప్రతినిధులు వారిచోటా నాయకులకు ఆయా ప్రాంతాల్లోని రైతులకు సంబంధించిన భూములను కొందరు రికార్డుగా కొనుగోలు చేయగా మరికొందరు దౌర్జన్యంగా తీసుకొన్నారు. మరికొందరు డీకేటీ పొలాలను అధికారుల అండదండలతో ఆక్రమించుకోగా ఇలా పలు రకాలుగా సుమారు 2వేల ఎకరాల వరకు రాయచోటి చుట్టుపక్కల పరిధిలో భూమి హాంఫట్ జరిగిందని పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు. సంబం ధిత రెవెన్యూ అధికారుల వద్ద అడ్డగోలుగా ఆన్‌లైన్ చేయించుకొని రిజిస్టరు చేసుకున్నట్లు ఆరోపిస్తున్నారు. 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాయచోటి ఎమ్మెల్యేకి మంత్రి పదవి కూడా దక్కడంతో రాయచోటికి మంచి భవిష్యత్తు వచ్చిందన్న సంకల్పంతో రాయచోటి మంత్రి ఎక్కువగా దృష్టి మళ్లించి ఆక్రమించుకున్న వారి వద్ద నుంచి భూమిని వెలికితీస్తూ అదే కోవలో ఉన్నట్లు టీడీపీ నాయకులు చెబుతున్నారు. రెవెన్యూ అధికారులు కూడా కోట్లలో అక్రమంగా సంపాదించుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ మంత్రి ఇలాకాలో భూములు హాంపట్ చేసిన నాయకులను వదిలే ప్రసక్తే లేదని టీడీపీ నాయకులు హెచ్చరిస్తున్నారు.

# దౌర్జన్యంగా మామిడి చెట్లు నరికివేత

**భూమి నాదని తెల్లవారుజామున 300 చెట్లు నరికివేత**

**పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసిన బాధితుడు**

**మల్లేశ్వర్‌రెడ్డి కేసు నమోదు చేసిన పోలీసులు**

**బద్వేలు / బ్రహ్మంగారిమఠం , ఆగస్టు4 ప్రభాతవార్త :**



బద్వేలు – బ్రహ్మంగారిమఠం సరిహద్దు నందిపల్లె దొడ్ల డైరీ వద్ద మల్లేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి భూమిలో 300 మామిడిచెట్లను నరికివేశారు. భూమి మాది అని ఓబులేసు అనే వ్యక్తి తన అనుచరులతో వచ్చి తెల్లవారుజామున చెట్లన్ని నరికేసినట్లు తెలిసిందే. విషయం తెలుసుకున్న వెంటనే బాధితుడు మరియు భూ యజమానికి మల్లేశ్వర్‌రెడ్డి అక్కడికి చేరుకుని పరిశీలించగా చెట్లన్ని పడిపోయి ఉండడం చూసి ఆవేదన చెందాడు. వెంటనే మఠం పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారించుకున్న పోలీసులు ఓబులేసుపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. మల్లేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి సర్వే నెంబరు 536/1లో ఉన్న 2 ఎకరాల రిజిష్టర్ భూమి కొనుగోలు చేశారు. పక్కనే ఉన్న డీకేటీ భూమి అయిన నాలుగున్నర ఎకరాల భూమిని శ్రీదేవి, ఏసోబు అనే వ్యక్తుల నుంచి కొనుగోలు చేశారు. వారు ఇరువురినుంచి కొనుగోలు చేసిన మిగిలిన రెండు ఎకరాల భూమిని సర్వే చేసుకునేందుకు 2022 జూన్‌లో అధికారులకు విన్నవించుకోగా వారు కొలతలు వేసి వారి నివేదిక ప్రకారం ఎలాంటి సమస్య లేదని తెలుపుతూ పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు మల్లేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి అప్పటినుంచి భూమిని సాగుచేసుకుంటుండేవారు. ఈ మధ్య కాలంలో భూమిచుట్టూ కంచె వేసుకుని మామిడి చెట్లు నాటారు. పక్కనే భూమి ఉన్న ఓబులేసు అనే వ్యక్తికి రోడ్డు లేకపోవడంతో పెద్ద మనుషుల సమక్షంలో గత కొద్ది నెలల క్రితం పంచాయతీ చేసి చెప్పడంతో మల్లేశ్వర్‌రెడ్డి పెద్ద మనుషుల మాట కాదనలేక ఓబులేసు అనే వ్యక్తికి రోడ్డు కల్పించారు. అపుడే కంచె వేసుకుని ఇరువురు ఎవరి హద్దుల్లో వారు ఉన్నారు. రెండు మాసాల క్రితం లక్ష రూపాయలు ఖర్చు చేసి మామిడిచెట్లను నాటిన మల్లేశ్వర్‌రెడ్డి వాటికి నీళ్లుపడుతూ వస్తుండేవాడు. శనివారం మల్లేశ్వర్‌రెడ్డి లేని సమయంలో ఓబులేసు వారి బంధువులు భూమి దగ్గరకు వచ్చి వాదనకు దిగారు. ఇరువురి సమక్షంలో నీకు భూమిలో హక్కు ఉంటే నీ దగ్గర ఉన్న పత్రాలను తీసుకుని అధికారుల వద్దకు వస్తే ఎవరిభూమి ఎంతో చెబుతారనడంతో అక్కడి నుంచి అందరూ వెళ్లిపోయారు. అయితే ఆదివారం తెల్లవారుజామున ఓబులేసు తన అనుచరులతో వెళ్లి దాదాపు 300 మామిడి చెట్లను నరికి వేశారు. ఎన్నో రోజుల నుంచి వాటిని కాపాడుకుంటూ వచ్చిన యజమాని మల్లేశ్వర్‌రెడ్డి ఓబులేసు చేసిన పనికి ఆవేదన చెంది నేరుగా మఠం పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసి అతని వద్ద ఉన్న వివరాలను వారికితెలియజేశారు. చెట్లను నరికిన ఫోటోలు, వీడీయోలతో సహా ఆధారాలతో స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మామిడి చెట్ల నరికి వేతపై మల్లేశ్వర్‌రెడ్డి ఆవేదనకు గురయ్యారు.



## వైభవంగా శ్రీ రమాదేవి సహిత శ్రీ సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ట

**ఈ నెల 5నుంచి 9వరకు వైభవంగా జరగనున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు**





**బద్వేలు అర్బన్, ఆగస్టు4 ప్రభాతవార్త :**

బద్వేలు మున్సిపాలిటీ పరిధి నెల్లూరు రోడ్డు, గౌరిశంకర్‌నగర్‌లో ఇటీవల బ్రాహ్మణ సంఘం కమిటి సభ్యుల సహకారంతో నిర్మాణం చేపట్టిన శ్రీ రమాదేవి సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ ఆదిశంకరాచార్య సహిత, శ్రీ గాయత్రి దేవి, శ్రీ ఆదిత్య అంబిక, విష్ణుగణనాథ సహిత ఉమామహేశ్వర స్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహ, గరుత్మంత ధ్వజ మరియు ఉత్సవ మూర్తుల సంప్రోక్షణ చల ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభాబిషేక మహోత్సవాలు శ్రావణమాసం 5వ తేది నుంచి 9వ తేది వరకు అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేవస్థాన అధ్యక్షులు చెప్పలి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణ సంఘం కమిటి గౌరవాధ్యక్షులు ఎ.నాగరాజు శర్మ, హనుమంతరావు, రాజేశ్వరరావు, సీతారామశాస్త్రి, సత్యనారాయణ శర్మ, గౌరవసలహాదారులు రాయపెద్ది సుబ్బరామశర్మ, ప్రధాన కార్యదర్శి తంగి సత్యనారాయణ శర్మ, కోశాధికారి బోయలకుంట్ల సుబ్బనరసయ్య , ఉపాధ్యక్షులు సింగనమల శివ ప్రసాదరావు, తీర్థాల నాగరాజశర్మ, హెచ్‌ఎల్. మదుసూధనరావు, ప్రభాకరశాస్త్రితో పాటు పలువురు కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి అవసరమైన చలువపందిళ్లు, విద్యుద్దీపాలు, ఆలయ సుందరీకరణను వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. 5వ తేది సోమవారం ఉదయం గంగానయనం, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహ వచనం, మాతృకాపూజ, ఆచార్యాది రుత్విగరణం, పంచగవ్యప్రాసనం, అఖండ దీపారాదాన, సర్వతోభద్ర యంత్ర లింగతో భద్ర యంత్ర, నవగ్రహ, వాస్తు, దేవి సప్తశతి, విష్ణు సహస్ర పారాయణం, దీక్షాబంధనం, సాయంకాలం మృత్యంగ్రహణం, అంకురారోపణ, అగ్నిప్రతిష్ట, గణపతిహోమం, దీక్షా హోమం, జలాదివాసంతోపాటు పలు రకాల విశేష పూజలు వైభవంగా 9వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని కావున బద్వేలు ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృఫకు పాత్రులు కావాలన్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని శ్రీశ్రీశ్రీ శివరామానందసరస్వతి స్వామి పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ అయిలావఝుల రామకృష్ణ శాస్త్రి వారి శిష్యబృందంతో , బద్వేలు బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికలను బద్వేలు తహాశీల్దారు ఉదయబాస్కర్‌రాజుతోపాటు పలువురు అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులకు అందజేయడం జరిగిందని వారు తెలిపారు.

## ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కొత్త ప్రభుత్వం అమలు చేయాలి

**రాష్ట్ర అధ్యక్షురాలు సుభాషిణి డిమాండ్**

వార్త 2వ పేజీలో

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైక్ : వ్యక్తి దుర్మరణం

**మైదుకూరు ఆగష్టు 4, ప్రభాతవార్త :**

మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని 167వ జాతీయ రహదారిపై ఇందిరమ్మ కాలనీ సమీపాన ఆదివారం ఆర్టీసి బస్సును ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో చందు(19)అనే యువకుడు అక్కడిక్కడే దుర్మరణం చెందగా రాజేష్ అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడపకు తరలించారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు యువకులు ఇద్దరు దువ్వూరు మండలం నేలటూరు గ్రామానికి చెందిన చందు, రాజేష్‌లుగా గుర్తించారు. వారు ఇద్దరు స్నేహితలని, సొంత పనులమీద దువ్వూరు నుండి మిట్టమానుపల్లెకు వెళుతున్న సమయంలో మైదుకూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బ్రహ్మంగారిమఠం నుండి మైదుకూరు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చెసుకుందని స్థానికులు తెలియజేశారు. స్నేహితుల దినోత్సవం రోజు ఆ గ్రామంలో విషాధ ఛాయలు అలముకున్నాయి, పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.



నాకు న్యాయం చేయండి

- జిల్లా కలెక్టరు, ఎస్పీలకువిన్నవించిన నాగిపోగు కవిత

కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:



నన్ను ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసి తనకు మగ బిడ్డ పుట్టడానికి కారణమైన గొల్లపల్లి మహేశ్వర్‌తో వివాహం జరిపించాలని నాగిపోగు కవిత అన్నారు. ఆదివారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బద్వేలు మండలం బాలాయపల్లె దళితవాడకు చెందిన నాగిపోగు చిన్న ఓబులమ్మ భర్త ఓబులేసు కుమార్తెనైన నేను జిల్లా కలెక్టరు, ఎస్పీకి వవిన్నవించుకోవడం జరిగిందన్నారు. అదే గ్రామానికి చెందిన గొల్లపల్లి ఉమామహేశ్వర్ అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసి తనకు తెలియకుండా కువైట్‌కు వెళ్లిపోయాడని ఇప్పుడు తనకు మగ బిడ్డ పుట్టడం జరిగిందన్నారు. కనుక తనకు మోసం చేసిన ఉమామహేశ్వర్‌ను ఇండియాకు పిలిపించి అతనితో వివాహం జరిపించి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయం గ్రామంలో పెద్దలకు కూడా తెలియజేశామన్నారు. సీఎం నుంచి హైకోర్టు జడ్జికి మానవ హక్కుల సంఘానికి జిల్లా కలెక్టరు, ఎస్పీకి అందరికీ తెలిపామన్నారు.

ఆక్యుపంక్చర్ వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:



కడపలో ఉచిత మెగా ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాన్ని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. గురుకుల్ విద్యాపీఠ్ స్కూలులో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు ఉచితంగా ఆక్యుపంక్చర్ వైద్యశిబిరాన్ని డా.గిరీష్, డా.మల్లెల రామాంజులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను తెదేపా పొలిట్ బ్యూరోసభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవిరెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు హరిప్రసాద్, అలపర్తి పిచ్చయ్య చౌదరి, అతిథులుగా ఏవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సీఈవో వివేకానంద హాజరయ్యారు.

ఆషాడ అమావాస్యన శ్రీవీరభద్రుని ఆలయంలో ప్రత్యేక పూజలు

చిట్వేలి, ఆగస్టు 4, ప్రభాతవార్త:



ఆషాడ అమావాస్య చివరి రోజు సందర్భంగా పాత చిట్వేలి గ్రామంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మృత్యుంజయస్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. వేప ఆకుల తొడుగుతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకరణ పూజలు చేపట్టారు. పెద్దఎత్తున మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా స్వామి అమ్మవార్లను పూజించడం ఇక్కడ ప్రతీతి. ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

రాతి కూసాలు విరగ్గొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

- శ్రీనివాసులురెడ్డి

రాయచోటి, ఆగస్టు 4, ప్రభాతవార్త:



వీరబల్లె మండలంలోని మట్లి గ్రామ పంచాయతీ బత్తిన వాండ్లపల్లె సమీపాన గల గంగమ్మ గుడి వెనక భాగాన పొలంలో అదే గ్రామానికి చెందిన బత్తినవాండ్లపల్లె శ్రీనివాసులురెడ్డి పొలంలో కూసాలు విరగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన రాయచోటి రూరల్ సీఐతో పాటు వీరబల్లె ఎస్సై చంద్రమోహన్‌ను ఆశ్రయించారు. గ్రామానికి చెందిన మడితాటి సుజాత కృష్ణారెడ్డి ఆంజనేయులురెడ్డిలు రాత్రిపూట కసాలు విరగొట్టి తాము విరగొట్టలేదని చెబుతూ అదే గ్రామస్థులు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని సంబంధిత పోలీసులు విచారించి కూసాలు విరగ్గొట్టినవారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయమై ఎస్సైని వివరణ కోరగా కూసాలు విరగొట్టిన వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

వేంపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త ః



రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీలు కోరారు. ఆదివారం సంఘం సభ్యులతో కలిసి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డిలకు వారు వినతిపత్రాలు అందించారు. తాము అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌లు ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపారన్నారు. ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నాగేశ్వరరావు, బుజ్జి, కిట్టయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో చేనేతలకు ఘన సత్కారం

ప్రొద్దుటూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త:



కడప జిల్లా పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో చేనేత వృత్తిని ఇప్పటికీ కాపాడుతున్న పద్మశాలీయ నేతన్నలకు ఘనంగా సత్కరించారు. ఆదివారం స్థానిక రామేశ్వరంలోని శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో పద్మశాలీయ సంఘం కడప జిల్లా అధ్యక్షులు చెన్న వెంకట సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మేరువ వెంకటనరసింహ మూర్తి, కోశాధికారి భోగా ఆనంద్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 7న చేనేత వృత్తులను కొనసాగిస్తూ వారికి మరియు చేనేత కళాకారులను గుర్తించి వారిని సత్కరించాలన్నదే తమ ఆకాంక్ష అని జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రొద్దుటూరు, గూడెం చెరువు, దుగ్గాయపల్లి, మాధవరం నుండి 60సంవత్సరాలు పైబడి వృద్ధాప్యంలోనూ ఇంకా కుల వృత్తిని కొనసాగిస్తున్న చేనేతలను ఆహ్వానించి పది మంది దంపతులకు వీర జాకెట్ పంచ షర్ట్, కండువాలతో సత్కరించి గౌరవ సన్మానం చేశారు. అంతేకాకుండా జిల్లా సంఘం ఆధ్వర్యంలో కుల బాంధవులకు అన్ని రకాలుగా ప్రభుత్వ పథకాలు అందేలా వారి అభివృద్ధికి కృషి చేయడం తమ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వద్ది నరసింహులు, మేరువ పెంచలయ్య, నందం లక్ష్మణ్‌కుమార్, గుణిశెట్టి సురేష్ బాబు, చెన్నా చంద్రబాబు, వద్ది బాలుడు, అగ్గారపు శ్రీనివాసులు, జింకా విజయలక్ష్మి, గుణిశెట్టి సునందనా రాజశేఖర్, డాక్టర్ తనికంటి మునీ రామప్రసాద్ మరియు కమిటీ సభ్యులు సోముజానకి రామయ్య, జానపాటి సింగరయ్య, జలదుర్గం మునిస్వామి, గంజి సదానంద, మేరువ ప్రసాద్, నాగమల్ల శంకర్, జక్కా కులశేఖర్, పోలంకి వరదరాజులు, వద్ది రంజిత్ బాబు, చెన్నా రంగస్వామి, బుసా బాలయ్య, మేరువ శ్రీకాంత్, అవ్వారు నరసింహులు, సాధు అశోక్, జింకా చంద్రబాబు, వద్ది సూర్యతేజ, వద్ది నవీన్, పోలంకి రాజేంద్ర, వద్ది మాధవ, జక్కా లక్ష్మయ్య మరియు కుల బాంధవులు పాల్గొన్నారు.

మహిళా అనుమానాస్పద మృతి

యర్రగుంట్ల, ఆగస్టు 04, ప్రభాతవార్త:



యర్రగుంట్ల నగర పంచాయతీలోని ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన సునీత(30) అనే మహిళా ఆదివారం నాడు అనుమానాస్పదంగా మృతి చెందింది. వివరాల్లోకి వెళితే ఈమెకు హిందూపురంకు చెందిన నరసింహులు అనే వ్యక్తితో 14సంవత్సరాల క్రితం వివాహమైంది. నాలుగు సంవత్సరాల నుండి భార్యా భర్తలు ఇద్దరు యర్రగుంట్లలోనే నివాసం ఉంటున్నారు. మృతిపై అనుమానాలు ఉన్నాయని మృతురాలి తల్లి ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వెంటనే ఘటనా స్థలానికి ఎస్ఐ భాస్కర్ రెడ్డి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పాత బస్టాండ్‌లో అన్నదాన కార్యక్రమం

రాజంపేట అర్బన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:



రాజంపేటలోని పాత బస్టాండ్ నందు వీర చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి సంధర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ తొగట వీరక్షత్రియులకు ముఖ్యంగా అమ్మవారి భక్తులకు ఎంతో పవిత్రమైన రోజుది చౌడేశ్వరి అమ్మవారు జయంతిని ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులందరూ జరుపుకుంటారని ఈ సంధర్భంగా అమ్మవారి భక్తులు ఎవరు కూడ ఆకలితో ఉండకూడదని అమ్మవారి జయంతి నాడు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. అమ్మవారి చల్లని చూపులు భక్తులు అందరిపై ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.సూర్యచంద్ర, పార్లమెంట్ నాయకులు తోట నగేష్, బిజెపి ఓబీసీ మోర్చా ఆర్టిఐ సెల్ కన్వీనర్ సి.మహేష్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వి.వి రమణ, బిజెపి నాయకులు కే.శ్రీనివాసులు, చెన్నయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్దికోసమే ఎస్సీ వర్గీకరణ

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:




వర్గీకరణతో ఒరిగేదేమి లేదని మాల మహానాడు కారెం శివాజి వర్గం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లూరి గంగన్న తెలిపారు. ఆదివారం వారు ఈ విశయమై స్థానిక పాతబస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు తాము వ్యతిరేమన్నారు. వర్గీకరణతో మాల, మాదిగలు దూరం కావడమే తప్పా ఒరిగేదేమి లేదన్నారు. అసమానతలు కూడ తగ్గవని వివరించారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే భాజాపా నాయకులు ఎస్సీ వర్గీకరణ చేశారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రింకోర్టుకు వెళ్లనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు(కారెం శివాజి వర్గం), జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఇటికెట సుబ్రమణ్యం, జిల్లా కార్యదర్శి ఇల్లూరు శ్రీను, నాయకులు మేసా రవిశేఖర్, పెద్దదానం, పందిటి సత్య, వారాధి ఇమ్మానియేలు, కొండాపురం మండల నాయకులు వెంకటేష్, కరుణాకర్, జోసెఫ్, మాల పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు పందిటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి పూజలు

పెద్దఎత్తున పాల్గొన్న భక్తులు : అన్నప్రసాద వితరణ చేసిన ఆలయ నిర్వాహకులు



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:

ఆషాడ మాస అమావాస్య సంధర్భంగా చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలను ఆదివారం పట్టణంలోని పలు ఆలయాల నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. అన్ని చౌడేశ్వరి ఆలయాల వద్ద భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. స్థానిక సుబ్బిరెడ్డి కొట్టాలలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారికి విశేష అలంకరణ చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి క్యూలో నిలిచారు. సుబ్బిరెడ్డి కొట్టాలలోని చిన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు అలంకరణ, అమ్మవారి భక్తి గీతాలు ఆలపించి భజనలు చేశారు. స్థానిక వసంతపేటలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో జయంతి సంధర్భంగా ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. ఆర్టీపీపీ రోడ్డులోని అష్టభుజ మహాచౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. స్థానిక వినాయకనగర్‌లోని చౌడేశ్వరిదేవి ఆలయంలో, ఆర్ట్స్ కళాశాల రోడ్డులోని చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, జపహోమాదులతో పాటు భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌ను పూలతో సుందరంగా అలంకరించారు. అన్ని చౌడేశ్వరి దేవి ఆలయాలలో అమ్మవారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కొన్ని ఆలయాల నిర్వాహకులు సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి గ్రామోత్సవం నిర్వహించారు.

శివాలయంలో సహస్త్రనామ భస్మార్చన, భస్మ హారతి

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:



పట్టణ నడిబొడ్డున వెలసిన అగస్త్యేశ్వరాలయంలో ఆదివారం అమావాస్య సంధర్భంగా స్వామివారికి ప్రదోష కాల సమయంలో పంచామృత నానావిధ సుగంధ ద్రవ్య రుద్రాభిషేక సహితముగా స్వామివారికి సహస్రనామ భస్మార్చన, భస్మహారతి అమ్మవారికి కుంకుమార్చనలు ఆలయ ఈ.ఓ అండ్ సహాయ కమీషనర్ శంకర్ బాలాజి, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

స్నేహితుల ఆపన్న హస్తం

ఆదర్శంగా నిలుస్తున్న 2000-2001 పదవ తరగతి బ్యాచ్ విధ్యార్థులు

ఖాజిపేట, ఆగస్టు 04, ప్రభాతవార్త:



కష్టాలలో చిన్న నాటి స్నేహితులకు చిరు సహాయం చేస్తూ ఆపన్న హస్తము అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. ఖాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన బ్యాచ్. మండల పరిధిలోని పత్తూరుకు చెందిన నూనె రాఉ గత నెల 20వ తారీఖున గుండెపోటుతో మరణించాడు. వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని తనతో పాటు చదివిన 2000-2001 విద్యా సంవత్సరం బ్యాచ్ విధ్యార్థులు అనుకున్నారు. తమ స్నేహితుల కష్టాలలో ఒకరికొకరు పంచుకోవాలని, పూర్తి స్థాయిలో వారి కష్టాలను తీర్చలేకపోయిన ఒకింత ఆ కష్టాలను తగ్గించేలా సహాయ సహకారాలు అందించుకోవాలని తీర్మానించుకున్నారు. అనుకున్నదే తడువుగా తమ గ్రూపులోని వారు తమకు తోచినంత డబ్బులు వేసుకొని రాజు కుటుంబానికి సహాయం అందించారు. 2000-2001 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన తన చిన్ననాటి స్నేహితులు కదిలివచ్చి అతని భార్య, కుమార్తె, కుమారుడులకు ఆదివారం 90,000 రూపాయలు ఆర్ధిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 2000-2001 విధ్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా చౌడేశ్వరి మాత జయంతి వేడుకలు

రాజంపేట అర్బన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:



చౌడేశ్వరి ఆలయంలో ఆషాడ మాసం పురస్కరించుకొని చౌడేశ్వరి జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. సామాజిక వర్గం చెందిన మహిళతో పాటు పురుషులు పెద్ద ఎత్తున జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆమావాస్య కావడంతో ప్రత్యేకత సంతరించుకుంది. ఆలయ ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాంగణంలో ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పంచామృత అభిషేకాలను నిర్వహించారు. అష్టోత్తర శతనామావళిని పఠించారు. అన్నప్రసాద వితరణ చేశారు.

8 నుండి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

దువ్వూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మూడిళ్లపల్లె గ్రామ సమీపంలో పీరుసాబ్ పల్లె నందు ఈనెల 8వ తేది గురువారం నుండి 10వ తేది శనివారం వరకు ఏక శిల పట్టాభిరాముల విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. 8వ తేదిన రక్షాబంధనము, దీక్షాధారణ, మంత్రపుష్పము, అలాగే మంత్ర హోమము, 9వ తేదిన శుక్రవారం మహా మంగళహారతి, యంత్రాభిషేకము, మంత్ర పుష్పము అలాగే 10వ తేదిన యంత్రస్థాపన, ఏకశిల పట్టాభిరాముల విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంబ ప్రతిష్ట, అనంతరం శ్రీ సీతారాముల శాంతి కళ్యాణ మహోత్సవము నిర్వహిస్తామన్నారు. అలాగే పీరుసాబ్ పల్లె నందు మూడిళ్లపల్లె గ్రామం నందు స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ మూడు రోజుల పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కొత్త ప్రభుత్వం అమలు చేయాలి

రాష్ట్ర అధ్యక్షురాలు సుభాషిణి డిమాండ్

రాజంపేట అర్బన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:




గత ప్రభుత్వం ఇంకా ఆశా వర్కర్లకు అమలు చేస్తామని చెప్పిన ఒప్పందాలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయాలని రాష్ట్ర అంగన్వాడి వర్కర్స్ అధ్యక్షురాలు పి.సుభాషిణి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో యూనియన్‌తో జరిపిన చర్చల్లో కుదుర్చుకున్న ఒప్పందం జీవోలను జారీ చేయాలని డిమాండ్ చేశారు. లెప్రసీ, టిబి, కరోనా అలవెన్సుల బకాయిలను తక్షణం చెల్లించాలని వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, మెడికల్ సెలవులు ఇస్తామని ప్రకటించి ఇవ్వలేదని తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా యాప్‌లు తగ్గిస్తామని రికార్డులు ప్రభుత్వమే సరఫరా చేస్తామని, మరణించిన ఆశా కార్యకర్తలకు మట్టి ఖర్చు కింద 20వేలు ఇస్తారని హామి ఇచ్చారని వాటిని తక్షణమే అని డిమాండ్ చేశారు. రిటైర్‌మెంట్ వయస్సు 60 నుండి 62సంవత్సరాలకు పెంచుతూ జీవో జారీ చేసి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా కార్మికులకు కనీస వేతనం ఏర్పాటుచేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ఇన్చార్జి గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గాల ఆశా కార్యకర్తల సమావేశం రాజంపేట ఏఐటీయూసీ కార్యాలయం నందు ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యూటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆశా, అంగన్వాడి కార్యకర్తలపై జరుగుతున్న రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి, కో కన్వీనర్ సరోజ మాట్లాడుతూ స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు, ఇతర సమస్యలపైన ఉమ్మడి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ ఒకటి, రెండు, మూడు తేదీలలో విశాఖపట్నంలో జరుగూ ఏఐటీయూసీ జాతీయ సమ్మేళణాలను జయప్రదం చేయాలని కోరారు. మూడో తేది విశాఖ మహానగరంలో జరుగు కార్మిక ప్రదర్శణలో ఆశా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి.రాధాకృష్ణ, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.గంగాధర్, అన్నమయ్య జిల్లా యూనియన్ కార్యదర్శి రాజన్న, భాగ్యమ్మ, ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

కారుతో సహా 9ఎర్రచందనం దుంగలు స్వాధీనం

దువ్వూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దాసరిపల్లె గ్రామానికి తూర్పున తెలుగుగంగ కాలువ వద్ద నల్లమల్ల అటవీ ప్రాంతం నందు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి 9ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు మైదుకూరు అర్బన్ సీఐ మస్తాన్, ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. దువ్వూరు మండలం దాసరిపల్లె అటవి ప్రాంతంలో ఎర్రచందనం రవాణా జరుగుతున్నదని ఎస్పీ, డీఎస్పీలకు సమాచారం రావడంతో వారి ఆదేశాలమేరకు ఆదివారం దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో దువ్వూరుకు చెందిన పోలయ్య, తమిళనాడుకు చెందిన మణి, రాజన్నలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 9ఎర్రచందనం దుంగలు, 5గొడ్డల్లు, 3సెల్‌ఫోన్‌లు, హోండా సిటికి చెందిన కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. సంఘటన స్థలం నుంచి కొంతమంది పారిపోయారని వారిని కూడ అదుపులోకి తీసుకుంటామన్నారు. ఈ సంధర్భంగా ఇంచార్జ్ సీఐ మస్తాన్, ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో ఎవరైన ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితులపై కేసు నమోదు చేశామని వారిని త్వరలో కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు పేర్కొన్నారు.

బీఎస్ఆర్ సాగర్‌కు ఘనసన్మానం

బద్వేలు అర్బన్, ఆగస్టు 4 (ప్రభాతవార్త):



ప్రముఖ అవధాని ఆశావాది ప్రకాష్‌రావు 81వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో అరుదైన యూనివర్సల్ అచీవర్స్ బుక్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించి ప్రపంచ రికార్డు పొందిన భూషణ్ జాతీయ అవార్డు గ్రహీ సాగర్‌ను రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు. కళారత్న జయన్న, ఆశావాది శిరీష వాణి, వసంత గౌరి తదితరుల ఆధ్వర్యంలో ఈసభ ఘనంగా జరిగింది. ఈ అవధాన సభకు సభాధ్యక్షులుగా సుదామవంశీ, ముఖ్య అతిథిగా రంగాచార్య, సంచాలకులుగా శతావధాని ఆముదాల మురళీ, బోరెల్లి హర్ష, తదితరులు పాల్గొన్నారు

నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :

మదనపల్లె నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం తన నివాసం వద్ద నియోజక వర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ కార్యకర్తలందరికి ఎల్లవేళలా అందుబాటులో వుంటూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నిమ్మనపల్లి, రామసముద్రం రూరల్ మండలాల్లో రూ.10కోట్ల ఎన్ఆర్ఐజిఎస్ నిధులతో కాలువలు, రోడ్ల నిర్మాణ పనులు చేపడతామన్నారు. మదనపల్లె పట్టణంలో కూడా రోడ్ల నిర్మాణ పనులు చేపడతామన్నారు. పట్టణ పరిసరాల్లో భూకబ్జాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా 1000 పట్టాలు పేదలకు ఇవ్వటం జరుగుతుందన్నారు. టిట్కో ఇండ్లను లబ్దిదారులకు అందజేసి గృహప్రవేశాల కార్యక్రమం చేపడతామన్నారు. భూములు అన్యాక్రాంతంకు గురైన బాధితుల తనను సంప్రదిస్తే వారికి న్యాయం చేస్తానన్నారు. కొత్తగా వచ్చే అధికారులతో అందరూ సమన్వయం చేసుకుని పనిచేసుకోవానలి కార్యకర్తలకు సూచించారు. అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు వుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో నాదేళ్ల విద్యాసాగర్‌నాయుడు, ఎస్.ఏ.మస్తాన్, నాగూర్‌వల్లీ, షంషీర్, గాంధీ, జెసిబి వేణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బద్వేలులో బీసీ భవన నిర్మాణం చేపట్టాలి

బద్వేలు అర్బన్, ఆగస్టు 4 (ప్రభాతవార్త):



జనాభాలో 50 వాతానికి పైగా ఉన్న బీసీలకు నేటికి సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు బీసీ భవనం లేకపోవడం దురదృష్టకరమని జెట్టిబోయిన సింగరయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో స్థానిక సంఘమిత్ర కార్యాలయంలో పూలే మండల్ బీసీ కమ్యూని భవన నిర్మాణ సాధన కమిటి అధ్యక్షులు రమణయ్య అధ్వర్యంలో జరిగిన సమాశేశంలో శింగరయ్య మాట్లాడుతూ బీసీలు సమావేశాలు మరియు శుభకార్యాలు నిర్వహించుకొనుటకు ప్రభుత్వం ఎకరం అనువైన స్థలం కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. 2016లో నాటి టీడీపీ మినిష్టర్ కొల్లు రవీంద్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలో బీసీ భవనాలను కట్టించేందుకు ఆదేశాలు ఇచ్చారు. కానీ నాటి అధికారుల నిర్లక్ష్యం కారణంగా అవి పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేకదప్పారు. ఈవిషయమై పలుమార్లు ప్రజాప్రతినిధులకు వినతిపత్రం అందజేసినప్పటికీ ఫలితం శూన్యమన్నారు. ఇప్పటికైనా బీసీ కమ్యూనీటి భవన నిర్మాణాలు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ నాయకులుబాలచెన్నయ్య యాదవ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సూచనల మేరకు బీసీ భవన నిర్మాణం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, కౌన్సిలర్లు ఉంటా నరసింహులు, మిత్తికాయల రమణ, సుబ్బరాయుడు, వివిధ కుల సంఘాల నాయకులతోపాటు బి.సి.గురుమూర్తి, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు వెంకటరమణ యాదవ్, టీడీపీ రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి కొలవలి వేణుగోపాల్, కత్తిబ్రహ్మయ్య, వడ్డమాను వెంకటరమణ, రామసుబ్బయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

## అఫ్జల్‌ఖాన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఎన్ఆర్ఐలు

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి అఫ్జల్ ఖాన్ సమక్షంలో ఆదివారం ఎన్నారైలు రఫీఖాన్, అబ్దుల్ సలాం కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో ముస్లింలకు చాలా మేలు జరిగిందని ముస్లిం రిజర్వేషన్ కల్పించారని మైనార్టీ లోన్స్ కల్పించాలని హజ్ యాత్రికులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించేవారని అంతేకాకుండా ఏపీ ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్, జలయజ్ఞం ఇలాంటి చాలా పథకాలు ప్రవేశపెట్టి వారి జీవితాలలో వెలుగులు నింపారన్నారు. కేంద్రం పరిస్థితి చూస్తే రేపో, మాపో బీజేపీ ప్రభుత్వం పడిపోవడం ఖాయమని తెలుస్తోందన్నారు. అది జరిగితే పీఎం రాహుల్ గాంధీ అవుతారని షర్మిలారెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి ప్రత్యేకహోదా వస్తుందని, పరిశ్రమలు అందుబాటులోకి వస్తాయన్నారు. అలాగే ఎన్ఆర్ఐ వింగ్ ఏర్పాటు చేసి ఎన్ఆర్ఐ వింగ్ ద్వారా అక్కడ ఉన్న భారతీయుల కష్టాలను తీర్చే విధంగా కృషి చేస్తూ వారి సమస్యలను పరిష్కరించేలా ప్రయత్నిస్తామన్నారు.

## స్పిరిట్స్ కాలేజీలో ఎంసీఏ, ఎంబీఏ అడ్మిషన్లు ప్రారంభం

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

కడప రిమ్స్ రోడ్డు నందు ఉన్న శారదా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ టెక్నాలాజికల్ సైన్సెస్ (స్పిరిట్స్) కాలేజీలో 2024-25 సంవత్సరాలకు సంబంధించిన ఎంసీఏ మరియు ఎంబీఏ అడ్మిషన్లు జరుగుతున్నట్లు ఆ కళాశాల ఛైర్మన్ శ్రీమతి కె.నిర్మల మరియు సంచాలకులు ఎంసీ రవీంద్ర తెలిపారు. తమ సంస్థ స్థాపించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విద్యార్థుల ట్యూషన్ ఫీజులో కొంత రాయితీని ఆగస్టు నెల 10వ తేదీ వరకు కల్పించామని సంబంధిత విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆ కళాశాల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు. ఇతర వివరాలకు 9848664650, 8919772073 నంబర్లను సంప్రదించాలన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న తెదేపా జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్



**జమ్మలమడుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

మైలవరం మండలం వేపరాల గ్రామంలో చౌడేశ్వరి దేవి జన్మదినం సందర్భంగా కమిటీ పిలుపు మేరకు ఆదివారం జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ వారు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

మాల విద్యార్థి సంఘం రాయలసీమ అధ్యక్షులు నరేష్



**పీలేరు,ఆగస్టు 04 ప్రభాతవార్తః**

పట్టణంకు ఆనుకుని ఉన్న దళితవాడ నందు మాల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రజల్ని కలిసి మాట్లాడుతూ సోమవారం మదనపల్లెలో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు మదనపల్లె లో వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈకార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున మాల సోదరీ సోదరీమణులు అంతా కూడా హాజరు కావాలని రాయలసీమ మాల విద్యార్థి సంఘం అధ్యక్షులు మాల తోటినరేష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వర్గీకరణ పేరుతో అధికారంలో ఉన్న పార్టీలు అన్నదమ్ముల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నాయని అందులో భాగంగానే సుప్రీం కోర్టుచే వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇప్పించడం చాలా బాధాకరమన్నారు. గతంలో వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన దానిని పక్కన పెట్టి అధికార అహంకారంతో నేడు కూటమి అండదండలతో వర్గీకరణకు అనుకూల తీర్పుఇవ్వడం చూస్తుంటే రాబోయే కాలంలో రిజర్వేషన్లకే ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందని వారు ఆవేదన చెందారు. ఈసుప్రీం కోర్టు తీర్పు పైన ఉత్తర భారతదేశం అంతా అట్టుడుకుతుందని ఈవిధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మాతరపు సుప్రీం న్యాయవాదులంతా 9వ బెంచ్ అప్పీలుకు వెళ్లనున్నారన్నారు. ఈ నేపథ్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ద్వారా మాలల స్వరం వినిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వినోద్, శివ, హేమంత్‌కుమార్, రూపేష్, చంద్ర,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే అభివద్ది

**పీలేరు, ఆగస్టు 04 ప్రభాతవార్తః**




పట్టణ శివారు ప్రాంతంలోని శ్రీభువన విద్యాలయంలో జరిగిన ఏడవ జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొన్న అన్నమయ్య జిల్లా క్రీడాకారులకు ఉన్నత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నమయ్య జిల్లా సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పచ్చార సుధాకర్ విద్యార్థులకు సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా కూడా అభివద్ధి చెంది విద్యార్థుల సమగ్ర అభివద్ధికి తోడ్పాటు అందించవచ్చునన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో కూడా తమ ప్రాధాన్యత తేవడం జరుగుతుందన్నారు. అక్కడ పాల్గొన్న విద్యార్థులలో బాలుర సంఖ్యతో పాటు బాలికలు కూడా ఉండడం చాలా సంతోషదాయకమన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు తహాశీల్దారుగా భీమేశ్వరరావు

**పీలేరు, ఆగస్టు 04 ప్రభాతవార్తః**



పీలేరు నూతన తహాశీల్దారుగా రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కలెక్టరు ఉత్తర్వులు మేరకు భీమేశ్వరరావును తహాశీల్దారుగా నియమించినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. గతంలో కురబలకోట, తంభళ్లపల్లె వివిధ మండలాలలో తహాశీల్దారుగా పనిచేసి తన సొంత నిధులతో కార్యాలయాలకు కావాలసిన రంగులు,పరికరాలు కొనిచ్చిన సేవాభావంగల వ్యక్తి అని తెలిసింది. ఏది ఏమైనప్పటికి పీలేరు ప్రజలకు రెవెన్యూ కార్యాలయంలో కావలసిన పనులు నిమిత్తం నూతన తహాశీల్దారుగా భీమేశ్వరరావును నియమించడం పట్ల పీలేరు ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.

## కోడూరు నియోజకవర్గ బలిజ సేన కార్యదర్శిగా పసుపులేటి జయచంద్ర

**రైల్వేకోడూరు,ఆగష్టు 4,ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు నియోజకవర్గ బలిజసేన కార్యదర్శిగా నియమించినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవికి సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కాట్ ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి అనంతరాయులు,కోడూరు నియోజక వర్గ అధ్యక్షులు సుంకర రవిలకు ప్రత్యేకత కృతజ్ఞతలను తెలుపుతున్నామని ఈ పదవిని శక్తి వంచన లేకుండా అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని పసుపులేటి జయ చంద్ర అన్నారు.రానున్న రోజుల్లో ప్రజా సేవకు అంకితమై సేవను అందిస్తామన్నారు.

## దుష్టశిక్షణకే శ్రీ చౌడేశ్వరీదేవత ఆవిర్భావం

**గాలివీడు, ఆగస్టు 4(ప్రభాతవార్త):**



కలియుగంలోని దుష్టులను శిక్షించడానికి శ్రీ చౌడేశ్వరీదేవత కర్నూలు జిల్లా నందవరంలో ఆషాడ మాస అమావాస్య రోజున ఆవిర్భవించిందని వేదపండితులు సుబ్రమణ్యంశర్మ పేర్కొన్నారు. ఆదివారం ఆషాడ అమావాస్య శ్రీ అమ్మవారి జయంతి సందర్భంగా పూలికుంట గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్‌మూర్తికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ ఆదిపరాశక్తి అయిన శ్రీ చౌడేశ్వరిదేవత పూలికుంట గ్రామంలో భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ ప్రజల కొంగుబంగారమై విరాజిల్లుతుందన్నారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన న్యాయవాది కౌన్సిల్‌సభ్యుడు ద్వారకనాథ్‌రెడ్డి

**కలికిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



చిత్తూరు స్మార్ట్ సిటీ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ సీఎస్‌సీడీఎస్ సీటీఆర్ తరుపున చివరి ఉమ్మడి ఏపీ మాజీ సీఎం ప్రస్తుత బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం మధ్యాహ్నం ఏపీ న్యాయవాద కౌన్సిల్ ఛైర్మన్ నల్లారి ద్వారకనాథ్‌రెడ్డి స్వగృహంలో ఆయనతో పాటు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన నగర సమస్యలను సానుకూలంగా విన్నారు. తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. అలాగే ప్రస్తుత కొత్త కోర్టు భవనాలను తను ఉన్నప్పుడే అనుమతులు ఇచ్చానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎన్ఆర్.ప్రసాద్, నటరాజ పాల్గొన్నారు.

## శిల్పారామంలో అదరగొట్టిన చిన్నారులు

**కడప కార్పొరేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



సాయంకాలం సమయంలో కడప శిల్పారామంలో చిన్నారులు తమ స్టెప్పులతో అదరగొట్టారు. ఆదివారం కడప శిల్పారామంలోని శిల్ప కళావేదికపై మిస్బా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో ఖాజీపేటకు చెందిన వరల్డ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు సినీ నృత్యాలతో కడప వాసులను అలరించారు. శ్రీరామ చరితం, నమామీ, వస్తావా జానకీ డ్యాన్సులతో వీక్షకులను అలరించారు. శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## మర్యాదపూర్వక కలయిక

**జమ్మలమడుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



కడప జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన హర్షవర్ధన్‌రాజును ఆదివారం జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులు ఉపాధి నైపుణ్యాలను నేర్చుకోవాలి



**వేంపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త ః**

విద్యార్థులు ఉపాధి పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను తప్పనిసరిగా నేర్చుకోవాలని ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు ప్రొఫెసర్ ఎవిఎస్ఎస్ కుమారస్వామి గుప్తా అన్నారు. ఆదివారం సీఎస్‌ఈ విభాగంలో ఫైలాన్ ఫుల్‌స్టాక్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్ నిర్వహించారు. రీసోర్సు పర్సన్ సతీష్, బృందం విద్యార్థులకు ఉద్యోగాల ఎంపికకు కావల్సిన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో డాక్టర్ పి.రవికుమార్, అకాడమిక్ డీన్‌లు డాక్టర్ సిహెచ్ రత్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్మలవారిపల్లె గ్రామంలో ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి పుట్టిన రోజు వేడుకలు

– అమ్మవారిని దర్శించుకున్న ముద్దనూరు మండల వ్యవసాయాధికారి

**జమ్మలమడుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



మైలవరం మండలం కర్మలవారిపల్లె గ్రామంలో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా అమ్మవారిని ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామంలో వెలసిన అమ్మవారిని దర్శించుకొని సకాలంలో మంచి వర్షాలు పడాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కుమార్తె దివ్య, కుమారుడు నిహాల్‌రెడ్డి, గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు

**రామాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



సుద్దమల్ల పంచాయతీ ఓబుల్‌రెడ్డిగారిపల్లెలో ఆదివారం చౌడేశ్వరిదేవి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, స్వస్తివవాచకం, మహావిష్ణు పూజ, పంచామృతాభిషేకం తొగట వీర క్షత్రియుల ఆలయ ధర్మకర్తలు గ్రామస్థులు పాల్గొని ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మూలవిరాట్‌ల ఉత్సవాలకు పట్టుచీరలతో అలంకరించి బంగారు నగలు ఆమెకు అలంకరించారు. అనంతరం వచ్చిన భక్తులకు మహిళలకు మంగళహారతులు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. భజనలు గ్రామోత్సవం అమ్మవారికి నిర్వమించారు.

## కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి

– ఆదుకోవాలని బాధితుడి వినతి

**పెండ్లిమర్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం తుమ్మలూరు పంచాయతీ గోపరాజుపల్లిలో ఉండే పంగా బైరేష్ 5 గొర్రెలు పంగా ఈశ్వరయ్య 5 గొర్రెలు, గణేష్ 5కు చెందిన 5 గొర్రెలు శనివారం రాత్రి గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి చంపచడం జరిగింది. వాటి విలువ దాదాపు రూ.1.5లక్షలు ఉంటుంది. మాకు ఒక సంవత్సరం ఆదాయం పోయిందని మాకు వాటితోనే జీవనాధారమని మా కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి మరియు ప్రజా ప్రతినిధులను వేడకుంటున్నారు.

## ఘనంగా చౌడేశ్వరి జయంతి వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**



మదనపల్లె పట్టణంలో వెలసిన శ్రీచౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. విశేష అలంకరణలతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కమీటి, నిర్వాహకుల అధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు భక్తులను అకట్టుకున్నాయి. ఉదయం పంచామృత అభిషేకంను నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంతం అమ్మవారిని పుష్పపల్లకిలో పురవీధుల్లో ఊరేగించారు. అలాగే ఉచిత వైద్యశిబిరం, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. అమ్మవారి జయంతి వేడుకల్లో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబులు పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆలయ ఛైర్మన్ పురాణం చంద్రశేఖర్ అధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడకలు కనులపండగలా జరిగాయన్నారు. నీరుగట్టువారిపల్లిలో వెలసిన అమ్మవారు మదనపల్లె పట్టణ ప్రజలను కాపాడుతోందన్నారు. అమ్మవారితో పాటు, సుబ్రమణేశ్వరాస్వామి, మహాగణపతి స్వామి వారి అలంకరణలు కూడా భక్తులను అకట్టుకున్నాయన్నారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో తోగట వీర క్షత్రియ సంఘం నాయకులు గుండ్లపల్లి యుగేశ్వరాబు (పెదబాబు), రత్నయ్య, పవన్, ఉప్పు రామచంద్ర, మోడెం సిద్దప్ప, కమలామర్రి కృష్ణ, నీలకంఠ, మోడెం నాగరాజు, వెంకటేష్, ప్రభాకర్, లోకేష్, శివకుమార్, నారాయణ, శంకర తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు

**లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 4,ప్రభాతవార్త:**



మండలం లోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మతల్లికి ఆదివారం భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు భక్తులతో గంగమ్మజాతర ఆవరణం అంత కిక్కిరిసింది ఆషాడ మాసంలో అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పిస్తారు ఈ ఆషాడ మాసంలో చాలా మంది అమ్మవారికి మొక్కుబడులు చెల్లిస్తారు.వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు చెల్లు గంగయ్య యాదవ్ కుటుంబ సభ్యులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి దర్శన భాగ్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి నాగేశ్వరమ్మ మార్కండేయ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంటనష్టపరిహారం చెల్లించాలి

– తులసిరెడ్డి డిమాండ్

**వేంపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త ః**



జిల్లాలో కరవు రక్కసి కరాళ నృత్యం చేస్తోందని, కాంగ్రెస్ కమిటి రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఖరీఫ్ సాగు లక్ష్యం 79,115 హెక్టర్లలో కాగా కేవలం 17వేల హెక్టార్లలో మాత్రమే రైతులు పంట సాగుచేశారన్నారు. అందులోనూ వర్షాలు లేకపోవడంతో 7వేల హెక్టార్లలో పంట ఎండిపోయిందన్నారు. మిగతా పంట ఎండిపోయేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే ఎండిన పంటలను రైతులు దున్నేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## మంత్రి వర్యా.. బెంగళూరు సర్వీస్ ఏర్పాటు చేయండి

**తంబళ్లపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



గత ఏడాది క్రితం రాయచోటి నుంచి వయా తంబళ్లపల్లె, ములకల చెరువు మీదుగా బెంగళూరుకు ఆర్టీసీ సర్వీస్ నడిచేది. ఈ సర్వీసు ద్వారా రాయచోటితో పాటు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రయాణికులకు అటు బెంగళూరు, ఇటు జిల్లా కేంద్రం రాయచోటికి చాలా సౌకర్యంగా ఉండేది. గత నెల రోజులుగా రాయచోటి నుంచి బెంగళూరు వెళ్లే బస్సు సర్వీసు నిలిపివేయడంతో స్థానికంగా గల ప్రజలు బెంగళూరు వెళ్లడానికి మదనపల్లి మీదుగా వెళ్లాల్సి వస్తోంది. ఈ విషయమై స్థానిక ప్రజలు అధిక దూరంతో పాటు సమయభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషంపై ఆదివారం తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రజలు రాష్ట్ర రవాణా శాఖమంత్రి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా మంత్రి స్పందించి జిల్లా కేంద్రం రాయచోటి నుంచి బెంగళూరు సర్వీసు పునరుద్దరణతో పాటు తంబల్లపల్లె నియోజకవర్గ కేంద్రంతో పాటు బి.కొత్తకోట, వయా తంబళ్లపల్లె, ములకలచెరువు మీదుగా అదనపు సర్వీసులు, జిల్లా కేంద్రం నుంచి తంబళ్లపల్లె ప్రముఖ పర్యాటక కేంద్రమైన మల్లయ్యకొండకు ప్రత్యేక సర్వీసు నడపాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

**తంబళ్లపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లెమండలం పరసతోపు పంచాయతీ బురుజులో వెలసిన చౌడేశ్వరిదేవి జయంతి వేడుకలు ఆదివారం తొగట వీర క్షత్రయ సంఘ సభ్యులు, స్తానిక ప్రజలు వైభవంగా నిర్వహించుకున్నారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయం ప్రత్యేక విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ప్రత్యేక వాయిద్యం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ జయంతి కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి తొగట వీర క్షత్రియ భక్తులు హాజరయ్యారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు

**రాయచోటి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాల సందర్భంగా రాయచోటి డైట్ కాలేజీలో లయన్ పి.ఎస్.హరినాథ్‌రెడ్డి, లయన్ శివారెడ్డి, లయన్ ప్రసాద్ నాయుడు ఆర్థిక సౌజన్యంతో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాతలు మాట్లాడుతూ విద్యా వారోత్సవాలు మా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే అవగాహన సదస్సు ఎనిర్వహించి అనంతనం అన్నదాన కార్యక్రమం ఎనిర్వహించడం జరిగిందన్నారు. డైట్ కాలేజీ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీఎంటీ కోఆర్డినేటర్ లయన్ పీఎస్ హరినాథ్‌రెడ్డి, జోన్ ఛైర్మన్ లయన్ షేక్ మహ్మద్, కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహ్మద్, కోశాధికారి లయన్ జి.కిశోర్‌కుమార్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు లయన్ షేక్ చాన్‌బాషా, లయన్ శ్యామ్, వినోద్‌కుమార్‌నాయక్, స్టాఫ్ రెడ్డప్పరెడ్డి, శివభాస్కర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రుచులకు షాహీ చైనీస్ ఫుడ్

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

రుచులకు మారు పేరు షాహీ చైనీస్ ఫుడ్‌ను ఆదివారం మానస చిన్నపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కడప నగరం రవీంద్రనగర్‌లో షాహీ దర్బార్ హోటల్ అజామ్ కుమారుడు మాజీర్ అబ్దుల్లా అబ్బాస్‌లు ప్రారంభించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని మానస చిన్నపరెడ్డి అన్నారు. అనంతరం ప్రొప్రైటర్ మా షాహీ చైనీస్ ఫుడ్‌లో చైనీస్, ఫాహీం, ఐస్‌క్రీం తదితర ఐటమ్స్ లభించునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆజామ్, జమాల్‌వలీ, జావీద్, నావాబ్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

– అమ్మవారికి విశేష పూజలు – వేల మందికి అన్నప్రసాద వితరణ



**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**
ఎర్రముక్కపల్లిలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి జయంతిని పురస్కరించుకొని జగజ్జనీ, ఆదిపరాశక్తి తొగటవీర క్షత్రియుల ఆరాధ్యకుల దేవత శ్రీ చౌడేశ్వరిదేవి జయంతి వేడుకలు ఎర్రముక్కపల్లె, కడప పట్టణంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీచౌడేశ్వరిదేవి జన్మదిన సందర్భంగా అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి అర్చకులు అమ్మవారికి అభిషేకాలు, విశేష పూజాదికాలు నిర్వహించారు. వేలాది మంది ప్రజలకు అన్నదాన ప్రసాదం వితరణ చేశారు. శ్రీ చౌడేశ్వరిదేవి దేవస్థానం ఉపాధ్యక్షులు కొరముట్ల సుబ్బరాయుడు, రెబ్బ హరిబాబు, కోశాధికారి ఇడెం మల్లికార్జున, ఆలయ కమిటీ సభ్యులు మోతుకూరి సుబ్బరాయుడు, మోతుకూరి గువరయ్య, టేకూరి సుదర్శన్, టేకూరి పుష్పాంగద, తదితరులు తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ కార్యవర్గ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు, కడప నగర ప్రజలు ఎర్రముక్కపల్లి ప్రజలు పాల్గొన్నారు.

# సంతోషంగా స్నేహితుల దినోత్సవం



**జమ్మలమడుగు, ఆగస్టు 4, ప్రభాతవార్త:**
స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం పల్లె, పట్టణ ప్రాంతాల్లో వివిధ ప్రదేశాలలో స్థిరపడిన బాల్య మిత్రులు అందరూ ఒకే చోట చేరి ఆనందంగా గడిపారు. జమ్మలమడుగు పట్టణంలోని పీఆర్ హైస్కూల్లో చదువుకున్న స్నేహితులు ఆదివారం పట్టణంలో ఒక చోట కలిసి ఒకరినొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుని తమ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్ హైస్కూలు సొసైటీ సభ్యులు, బాల్యమిత్రులు, పఠాన్ ఖాజా షరీఫ్‌ఖాన్, శ్రీనివాసులు, కోవెలకుంట్ల ఖాజా మొహిద్దీన్, అనంతగిరి నరసింహులు, బేపారి మహ్మద్ మజహర్ అలీ, మార్తల జయవర్ధన్‌రెడ్డి, పిట్టా రాముడు, హరి తదితర బాల్యమిత్రులు దాదాపు 30 మంది పాల్గొని స్నేహితుల దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

# భూ బాధితులకు అండగా వుంటాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
రెవెన్యూ భూబాధితులకు అండగా వుంటూ వారి కోసం రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేపడతామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఆదివారం మదనపల్లె పట్టణంలోని రాజ్‌భవన్ ఫంక్షన్‌హాల్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు అధ్వర్యంలో భూబాధితుల సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు, భూ కబ్జాదారులు కలిసి చేసిన అవినీతి అక్రమాలు బయటపడకుండా చేయటం కోసం ప్రభుత్వ రికార్డులను తగలబెట్టడం దుర్మార్గం అన్నారు. భూకబ్జాలకు అండగా వున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నైతిక బాధ్యత వహించాల్సిన అవసరముందన్నారు. రాజకీయ పలుకుబడితో పేద ప్రజల భూములను లాక్కోవటం జరిగిందన్నారు. దీంతో భూములు కోల్పోయిన భూబాధితులు సబ్‌కలెక్టర్ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నా న్యాయం జరగలేదన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలో భూ ఆక్రమాలు జరిగాయని వాటి కోసం సిపిఐ అధ్వర్యంలో ఉద్యమాలు చేసి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి బాధితులకు న్యాయం చేయాలని కోరటం జరిగిందన్నారు. ఈనెల 20న విజయవాడలో భూబాధితుల సమావేశం నిర్వహించబోతున్నామన్నారు. రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఈశ్వరయ్య మాట్లాడుతూ మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో వెయ్యి ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు, వంకలు, వాగులు, చెరువులు కబ్జా చేశారన్నారు. రెవెన్యూ అధికారుల అండతోనే కబ్జాలు జరుగుతున్నాయన్నారు. గతంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన గిరీషాపైన విచారణ చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసోడియా మదనపల్లెకు వచ్చేసిన సమయంలో 500 మందికి పైగా బాధితులు ఫిర్యాదులు చేయటం జరిగిందన్నారు. భూబాధితులకు సిపిఐ పార్టీ అండగా వుంటుందన్నారు. కార్యాక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, సహాయ కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబ శివ, సుధీర్‌కుమార్, మనోహార్‌రెడ్డి, సుమిత్ర, నియోజకవర్గ కార్యదర్శి మురళి, మాధవ్ పాల్గొన్నారు.

# చిన్నారులకు బ్లాక్‌బెల్ట్స్ ప్రదానం



**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
ఒకినోవా గోజురియా కరాటే దూ ఫెడరేషన్ మలేషియా బ్లాక్‌బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో ప్రతిభ చాటిన చిన్నారులకు బాక్లబెల్ట్స్‌ను ప్రధానం చేసినట్లు కరాటే మాస్టర్ ఎఆర్.సురేష్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసు నుంచే కరాటే శిక్షన ఇప్పించటం ద్వారా ఆరోగ్యం, శారీరక ధృఢత్వం, ఏక్రాగత, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. బ్లాక్‌బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో యూత్ కరాటేక్లబ్ విద్యార్థులు ప్రతిభచాటారన్నారు. ప్రతిభ చాటిన చిన్నారులను ఆయన అభినందించారు.

# సౌత్‌జోన్ హాకీ పోటీలకు మదనపల్లె విద్యార్థులు

**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**
హాకీ ఇండియా అధ్వర్యంలో నిర్వహించే సౌత్‌జోన్ హాకీ పోటీలకు మదనపల్లెకు చెందిన అఖిల్‌వెంకట్, బాలాజీలు ఎంపికైనట్లు జిల్లా హాకీ అసోషియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ప్రసాద్, శివప్రసాద్‌లు తెలిపారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ జూలైలో జరిగిన హాకీ పోటీల్లో ప్రతిభచాటిన ఆఖిల్ వెంకటేష్ ఈనెల 13 నుంచి బెంగళూరులో జరిగే సౌత్‌జోన్ జూనియర్ మెన్‌క్యాంపుకు, బాలాజీ పులివెందులలో జరిగే సబ్‌జూనియర్ మెన్ క్యాంపుకు ఎంపికైయ్యారన్నారు. వీరి ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పనులు పారదర్శకంగా ఉండాలి

– ఏపీవో అంజనప్ప



**తంబళ్లపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్న ఉద్దేశంతో ఏర్పాటైన ఉపాధి హామీ పనులు పారదర్శకంగాఉండేలా చూడాలని ఏపీవో అంజనప్ప అభిప్రాయపడ్డారు. గుండ్లపల్లి సర్పంచ్ మౌలాలి ఆధ్వర్యంలో పంచాయతీ సచివాలయంలో జరిగిన ఉపాధి హామీ గ్రామసభలో సచివాలయ పరిధిలోని గుండ్లపల్లి, గంగిరెడ్డిపల్లి, దిగువపాలెం పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనుల వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్లు రాణి, తదితరులు గ్రామ సభకు వివరించారు. గతంలో జరిగిన ఉపాధి హామీ పనులను గత 4 రోజులుగా సామాజిక తనిఖీ బృందం తాము చేసిన సర్వే వివరాలను గ్రామ సభకు వివరించారు. గతంలో పనిచేసిన ఉపాధి హామీ పనులకు బిల్లులు మంజూరు కాలేదని గ్రామ సభలో కూలీలు ప్రశ్నించగా త్వరలో నిధులు విడుదల అవుతాయని అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఉపాధి హామీలు పండ్ల తోటలు పెంపకం, సెరికల్చర్, మొక్కలు నాటే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ సుబ్బారావు, ఈసీ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరమణ, డీఆర్పీ భగవాన్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చౌడమ్మ తల్లికి పూజలు



**పెండ్లిమర్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**
చౌడేశ్వరి అమ్మవారి కడగంటి చూపుతో భక్తులను రక్షిస్తూ, కరుణా కటాక్ష వీక్షణాలతో భక్తుల కొంగు బంగారంగా నిలుస్తోందని మాజీ కార్పొరేటర్ గుమ్మళ్ల విశ్వనాథరెడ్డి రామిరెడ్డి రామాంజనేయులురెడ్డిలు అన్నారు. పెండ్లిమర్రి మండలంలోని ఎగువపల్లె గ్రామంలో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున విశేష పూజలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో వచ్చే అమావాస్య రోజు అమ్మవారితో పాటు శివునికి అభిషేకాలు, ఇతర పూజలు ఎనిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అనపంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుమ్మల విశ్వనాథరెడ్డి, రామిరెడ్డి రామాంజనేయులురెడ్డి, గోసుల రాంరెడ్డి, జి.ముని రెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, చింబుబ్బ, ప్రతాప్‌రెడ్డి, మనోసాగర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, మునిరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, ఆలయ అర్చకులు, మహిళలు, పిల్లలు, భక్తులు పాల్గొన్నారు.

# లింగోద్భవ మహాశివుడికి అమావాస్య అన్నాభిషేకం



**పీలేరు, ఆగస్టు 04 ప్రభాతవార్త:**
నియోజకవర్గలోని వాల్మీకిపురం పడమర పొలిమేర ధర్మపథం శ్రీకార్యసిద్ది అభయాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీజగన్మాత గోముఖ దేవి సమేత శ్రీహరిహర లింగోద్భవ మహాశివునికి వైభవంగా అన్నాభిషేకం జరిగింది. షిరిడిసాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్టు అధ్యక్షులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అమావాస్య పూజలు, హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి సప్తధాతు, క్షీర, హరిద్ర, కుంకుమ, చందన విభూతి, అన్నాభిషేకం భక్తిశ్రద్ధలతో చేశాఉ. అమావాస్య సందర్భంగా పితదేవతల ప్రీతిగా అన్న సూక్త పారాయణ మరియు హోమం విశేషంగా జరిగింది. పిత దోష నివారణ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.

# ముఖ్యమంత్రి ఆశయానికి కట్టుబడదాం : ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు,ఆగష్టు 4,ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి కట్టుబడి పని చేయాలని రైల్వేకోడూరు టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు.ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో వెలుగు సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారని వాటినన్నిటిని పేదలకు చేరే విధంగా సాయి శక్తుల కృషి చేయాలని ఆయన వెలుగు సిబ్బందికి పిలుపునిచ్చారు.రైల్వేకోడూరు నియోజకవర్గం లో ఐదు మండలాల్లో పనిచేస్తున్న వెలుగు సిబ్బంది దారిద్ర రేఖకు దిగువన ఉన్న మహిళా కుటుంబాలను ఆర్థికంగా ముందంజలో ఉంచేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు.ముఖ్యంగా ముఖ్యమంత్రికి అభివృద్ది సంక్షేమం అనే రెండు పథకాలు రెండు కళ్ళు లాంటివని ఆయన అన్నారు.ముఖ్యంగా ఇచ్చిన హామీలకు కట్టుబడి ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను అన్ని సంఘాలలో ముందుంచే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకున్నారని,ఇప్పటికే లా అండ్ ఆర్డర్ పూర్తి స్థాయిలో పనిచేసే విధంగా కృషి చేశారని అన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని అమరావతికి 15 వేల కోట్లు కేటాయించడం రాష్ట్రాలలో అత్యధికంగా ప్రాధాన్యత ఏపీకి దక్కిందని ఆయన అన్నారు.ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాలలో పెండింగ్లో ఉన్న సమస్యలను విజయవంతంగా రానున్న రోజుల్లో ఏర్పాటు చేస్తామని ఆగష్టు 15 నుండి ముఖ్యమంత్రి ప్రారంభించబోయే సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలను ఆకట్టుకుంటాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు చూపిస్తున్న ఆదరణ ముఖ్యమంత్రి మానుశ్రీ చంద్రబాబు నాయుడు మిందు ప్రజలు పెట్టుకున్న అభిమానం మరువ రానిదని ఎక్కడికి వెళ్లినా సీఎంపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారని ముక్కారూపానంద రెడ్డి విలేకరులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్,తల్లెం రమణా రెడ్డి,ఎన్ఎస్ఆర్,తిరుపతి శేఖర్ సుబ్బరామిరెడ్డి తుమ్మెద తిరపాల్ తో పాటు వెలుగు సిబ్బంది,ఏపీఎంలో మల్లికార్జున రాజు,చంద్రకళ సుబ్బలక్ష్మి,నిరంజన్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రికి రవిచంద్ర, గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఘనస్వాగతం




**గాలివీడు, ఆగస్టు 4(ప్రభాతవార్త):**
రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గాలివీడు పర్యటనకు వచ్చిన సందర్బంగా మండల కేంద్రంలోని గౌతమ్ స్కూల్, రవిచంద్ర సీబీఎస్ఈ యాజమాన్యం శింటో ఇమ్మానేయుల్, సైజుథామస్‌లు విద్యార్థులు ఘనస్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలి

– రెవెన్యూ అధికారులు నిజాయితీగా పనిచేయాలి
– ఆగస్టు 15న అన్న క్యాంటీన్లు ప్రారంభం
– రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**గాలివీడు, ఆగస్టు 4(ప్రభాతవార్త):**
వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గాలివీడు మండల పరిషత్ సమావేశ భవనంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని శాఖలలో కెల్లా రెవెన్యూ శాఖ అత్యంత ముఖ్యమైనదన్నారు. ఈ శాఖలోని అధికారులు నీతి, నిజాయితీగా పనిచేసి భూసమస్యలు లేకుండా చూడాలన్నారు. గత 5 సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గానికి సంబంధించి భూపంపిణీలో అనర్హులకు భూములు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గతంలో జరిగిన భూపంపిణీపై ఎంక్వయిరీ చేసి అనర్హులు దోచుకున్న భూములను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకొని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పేదలందరికీ న్యాయం చేయడం జరుగుతుందన్నారు. గతంలో మంజూరైన ఇళ్లపై ఎంక్వయిరీ నిర్వహించి అనర్హులను తొలగించడం జరుగుతుందన్నారు. హౌసింగ్‌కు సంబంధించి త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. పేదవారి ఆకలి తీర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లను ఆగస్టు 15వ తేదీన ప్రారంభించడం జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని మళ్లీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి కూలీల కడుపు నింపడం చాలా సంతోసంగా ఉందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్ లబ్దిదారులందరికీ ఆగస్టు 1వ తేదీన 99 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. గతంలో ఎప్పుడూ ఎవరూ చేయని విధంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి నెలా 1వ తేదీన లబ్దిదారుల ఇంటి దగ్గరికి వెళ్లి ఇవ్వడం ప్రతి ఒక్కరూ గౌరవించదగ్గ విషయమన్నారు. గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించడం జరుగుతుందన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కులం, మతం, ప్రాంత బేధాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అధికారులకు ఎటువంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ రమణారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీపీ పద్మావతమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శాశ్విత తాగునీటి సమస్య పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం



**రామాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**
శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీలోని బీసీ కాలనీ, కొత్తపల్లె గ్రామాల్లో ఆదివారం రక్షిత మంచినీటి పథకాన్ని మాజీ శాసనసభ్యులు గడికోట ద్వారకనాథ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు దేరంగుల శ్రీనివాసులు, సిలికాంపల్లి శివారెడ్డిల సొంత నిధులతో ఆ గ్రామాలకు మంచినీటి రక్షిత పథకానికి నిధులు ఇచ్చి బోరు వేయడం హర్షించదగ్గ విషయమన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యపైన అధికారులను సర్వే చేయించి సమస్యల గ్రామాలకు వెంటనే తాగునీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి, దేరంగుల శ్రీనివాసులు, సిలెకాంపల్లి శివారెడ్డి, మండల టీడీపీ నాయకుడు అంజనారెడ్డి, గడికోట భాస్కర్ రెడ్డి, రమణయ్య యాదవ్, శివశంకర్‌రెడ్డి, గడికోట ఆంజనేయరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, గోవిందరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవతా సేవా సంస్థ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 205 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు



**లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 4,ప్రభాతవార్త:**
లక్కిరెడ్డిపల్లె మానవతా సేవా సంస్థ,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఆదివారం స్థానిక నలంద హైస్కూల్లో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.అదిశ్రీ యన్ రవీంద్ర పరివేక్షణాలో దాదాపు 250 మందికి డాక్టర్ వంశీ కృష్ణ,డాక్టర్ రవితేజ,గౌరీ శంకర్ గారి ద్వారా నలందా విద్యానికేతన్ యందు పరీక్షలు నిర్వహించడం జరిగింది.వీరిలో 49 మందికి ఆపరేషన్స్ కొరకు తిరుపతికి ఉచితంగా తీసుకోని 6వ తేదీ తీసుకోని వెళ్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ,చైర్మన్...ఏ యస్ బాలసుబ్రమణ్యం మానవతా కేంద్రాకమిటీ సభ్యులు,వై. ప్రసాద్ యాదవ్ కో చైర్మన్ యన్ శివశంకర్ రెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి,జోన్ చైర్మన్ మహ్మాహద్ మండల అధ్యక్షులు రమణారావు కోశాధికారి పి.రవిశంకర్ జిల్లా సభ్యులు బి.రామాంజనేయులు,యమ్ రమణ,వీరనాగిరెడ్డి,డాక్టర్ సఫి నాయక్,పక్కిరయ్య, లయన్స్‌క్లబ్ మెంబెర్స్:లయన్ పవన్ కుమార్ నాయుడు,లయన్ రామ్మోహన్,లయన్ వెంకటరామిరెడ్డి లయన్ చాంద్ బాషా,పేషంట్స్ కు టిఫిన్,భోజనం లయన్ శివారెడ్డి,వీర నాగిరెడ్డి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అరవింద్ హాస్పిటల్ సిబ్బంది,మానవతా సిబ్బంది,లయన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# చౌడేశ్వరిదేవికి పూజలు చేసిన జడ్పీటీసీ సభ్యుడు



**వేంపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త :**
వేంపల్లెలో చౌడేశ్వరిదేవి జయంతి సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిరమిడ్‌నగర్‌లో ఉన్న చౌడేశ్వరి దేవిని ఆయన దర్శించుకుని పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటి సభ్యులు జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డికి శాలువాకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భారతి, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.